జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయుడు

కోవూరు: మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పడుగుపాడు పంచాయతీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, ఆయన అడుగు జాడల్లో నేటి తరం పయనించాలన్నారు. ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, డీఎల్డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్, జలజీవన్‌మిషన్ డైరెక్టరు భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరు: అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశారని యల్లాయపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎస్ తిరుమలయ్య కొనియాడారు. యల్లాయపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర ఫలాలు అన్నీ వర్గాల ప్రజలకు అందాలనే లక్ష్యంతో సమసమాజ స్థాపన కోసం జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో సమసమాజ స్థాపనలో మనమంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు వివేకానందరెడ్డి, సీహెచ్ చెంచయ్య, వై వెంకటేశ్వర్లు, కోవూరు సురేష్, పుష్పలత, శ్రీలత, కృష్ణ సుధా, హరిబాబు, సీఆర్పీ ఎం దయాకర్ పాల్గొన్నారు. అలాగే నార్తురాజుపాళెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ పీ కుమార్‌బాబు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. కళాశాల చైర్మన్ పెనుబల్లి బాబునాయుడు, డైరెక్టర్లు పీ కృష్ణ చైతన్య, జే చంద్రమౌళి, పీ రమేష్‌రెడ్డి, అధ్యాపకులు వీ అనీల్‌కుమార్, గల్లా కృష్ణ, ఎన్ఎస్ఎస్ అధికారి టీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



వెంకటాచలం: వీఎస్‌యూలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న సిబ్బంది, విద్యార్థులు

ఇందుకూరుపేట: దేశంలో సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అందరికీ ఆదర్శప్రాయుడని పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి అందించిన సేవలను కొనియాడారు.

బుచ్చిరెడ్డిపాళెం: స్థానిక అంబేడ్కర్ భవనంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. భీమతాటి వెంకటరమణయ్య, బట్టా విల్సన్, జనార్దన్, సందీప్, నరేష్, పవన్, కార్తీక్, మనోహర్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..

పొదలకూరు : స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘ అధ్యక్షుడు కొత్తలూరు కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు ఎస్‌కే మస్తాన్‌సాహెబ్, కార్యదర్శి కే లక్ష్మీనారాయణ, కోశాధికారి మస్తానయ్య, వీవీ రమణయ్య యాదవ్, సభ్యులు పాల్గొన్నారు.

- జగ్జీవన్‌రామ్ భవన్‌లోని విగ్రహానికి మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మనుబోలు: జగ్జీవన్‌రామ్ నేటి తరానికి ఆదర్శనీయుడని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు కొనియాడారు. మండల పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, మంత్రిగా, ఉపప్రధానిగా జగ్జీవన్‌రామ్ అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈఓపీఆర్డీ రమణయ్య, పీఆర్ డీఈ చంద్రశేఖర్, ఏఓ రవికుమార్, అరుణ్‌కుమార్, హరహరరెడ్డి, దీపిక, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

విక్రమసింహపురి వర్సిటీలో..

వెంకటాచలం: కాకుటూరులోని విక్రమసింహపురి వర్సిటీలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. వీఎస్‌యూ పరీక్షల నియంత్రణాధికారి ఆర్ ప్రభాకర్, నీలమణికంఠ, డిప్యూటీ వార్డెన్ శ్రీకన్యరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కసుమూరులో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధికారప్రతినిధి మందల వెంకటశేషయ్య పూలమాలవేసి నివాళులర్పించారు.


కోవూరు: జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న


బుచ్చిరెడ్డిపాళెంలో..


ఇందకూరుపేట: పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో..


పొదలకూరు: విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో..


వెంకటాచలం: కసుమూరులో..


మనుబోలులో..


కొడవలూరు: యల్లాయపాళెం హైస్కూల్‌లో..

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు: రాష్ట్రంలోని అన్ని వర్గాల్లోని పేదల అభివృద్ధికి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పడుగుపాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంకల్ప పాదయాత్ర సమయంలో బ్యాంకుల్లోని పొదుపు రుణ బకాయిలను నాలుగు విడతల్లో చెల్లిస్తామని పొదుపు మహిళలకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ మేరకు అధికారంలోకి వచ్చాక వైఎస్సార్ ఆసరా పథకం కింద ఇప్పటి వరకు మూడు విడతల్లో కోట్లాది రూపాయల నగదును నేరుగా పొదుపు మహిళల ఖాతాల్లో జమచేశారని వివరించారు. కోవూరు నియోజకవర్గంలోని పొదుపు మహిళలకు ఇప్పటి వరకు రూ.110 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వం పొదుపు మహిళలను పసుపు-కుంకుమ పేరుతో మోసం చేసిందని గుర్తుచేశారు. గత టీడీపీ ప్రభుత్వ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలన ఏ విధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన కోసం రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. డీఏబీ చైర్మన్ నిరంజన్ బాబురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ చలపతిరావు, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లిఖార్జునరెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉపసర్పంచ్ అహమ్మద్, తహసీల్దార్ పద్మజ, ఎంపీడీఓ శ్రీహరి, ఈవో కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ముడుపుల వసూళ్లతో రైతులకు అన్యాయం

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి


నావూరు ఎస్సీకాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు : టీడీపీ ప్రభుత్వ హయాంలో మిల్లర్ల వద్ద ముడుపులు వసూలు చేసి ధాన్యానికి గిట్టుబాటు ధరలు లేకుండా రైతులకు అన్యాయం చేశారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని నావూరు సచివాలయం పరిధిలోని నావూరు పల్లిలో బుధవారం రాత్రి మంత్రి పర్యటించారు. తొలుత రూ.1.50 కోట్లతో నిర్మించిన సిమెంటురోడ్లు, సైడ్‌డ్రెయిన్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది ధాన్యం రైతులు ఊహించిన దాని కన్నా 20 శాతం అదనంగా ధరలు లభిస్తున్నాయని తెలిపారు. టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ప్రభుత్వాన్ని విమర్శించేందుకు అవకాశం లేక ఏవేవో సాకులు చెపుతూ ధరలు పెరగడానికి తమ ప్రభుత్వం కారణం కాదని ఆరోపిస్తున్నారన్నారు. ఆయన వ్యవసాయశాఖ మంత్రిగా వెలగబెట్టిన సమయంలో మిల్లర్ల వద్ద ముడుపులు దండుకుని రైతులకు అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. దేవుడి దయతో రైతులకు వాతావరణం అనుకూలించి ఎన్నడూ లేని విధంగా ధాన్యం ధరలు పెరిగినట్టు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయిస్తుందన్నారు. ఎన్ఎల్ఆర్ 34449 రకం ధాన్యం రబీ, ఖరీఫ్ సీజన్ల మధ్య వ్యత్యాసం ఉండడం వల్ల ఈ-క్రాఫ్ కాలేదని, వెంటనే చేయించి ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ నగేష్‌కుమారి, విద్యుత్ ఏఈడీ సురేంద్రబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కసనానాయక్, సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీపీ సుబ్బరాయుడు, గ్రామసర్పంచ్ గాలం వెంగయ్య, నాయకులు చొప్పా రమేష్, జీ.శ్రీహరి, చిన్నయ్య, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కును అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

తోటపల్లిగూడూరు: రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో మంత్రి పాల్గొన్నారు. తొలుత పొదుపు మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పొదుపు మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి సంతోషంగా జీవించాలని వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా సాయం అందజేస్తున్నారన్నారు. పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కాచెల్లెమ్మలకు జీవనోపాధి కల్పనే లక్ష్యంగా వైఎస్సార్ చేయూత పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థుల కోసం అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఆటో కార్మికులకు వాహన మిత్ర, తదితర సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు పొదుపు సభ్యుల ఖాతాల్లో వైఎస్సార్ ఆసరా మూడో విడత నిధులను జమ చేశారని తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం మూడు విడతల్లో జిల్లాలోని 34,440 గ్రూపులకు సంబంధించి రూ.826 కోట్లను మంజూరు చేసినట్లు వివరించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని 4,056 గ్రూపులకు రూ.91.83 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. తోటపల్లిగూడూరు మండలంలో 762 సంఘాలకు రూ.18.27 కోట్లను మంజూరు చేసినట్లు చెప్పారు. అనంతరం మండలంలోని 762 సంఘాల్లోని 7,628మంది పొదుపు సభ్యులకు వైఎస్సార్ ఆసరా మూడో విడతగా మంజూరైన రూ.6.10 కోట్ల నమూనా చెక్కును అందజేశారు. డీఆర్డీఏ పీడీ సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఇసనాక రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జెడ్పీటీసీ ఎంబేటి శేషమ్మ, నాయకులు టంగుటూరు పద్మనాభరెడ్డి, గూడూరు విష్ణుమోహన్‌రెడ్డి, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, మన్నెం చిరంజీవులగౌడ్, స్థానిక ఎంపీటీసీ సభ్యులు రాయపుశీనయ్య, వైకేపీ ఏసీ శ్రీనివాసులు, ఏపీఎం శైలజ, తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

ఇందుకూరుపేట: మండలంలోని కొత్తూరులో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నట్లు రాష్ట్ర పశుగణాభివద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి బుధవారం తెలిపారు. తొలుత కోఆపరేటివ్ రూరల్ బ్యాంక్‌లో నూతనంగా నిర్మించిన ఎరువుల గోదామును ఎమ్మెల్యే ప్రారంభిస్తారని చెప్పారు. మండలాధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

కమనీయం సీతారాముల కల్యాణం



పొదలకూరు: పట్టణంలోని శ్రీరామమందిరంలో సీతారాముల కల్యాణాన్ని బుధవారం రాత్రి అత్యంత కమనీయంగా నిర్వహించారు. సీతారాముల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. ఉభయకర్తలుగా కోనం బ్రహ్మయ్య, వూకోటి వెంకటేశ్వర్లు, వూకోటి లక్ష్మీనారాయణ దంపతులు వ్యవహరించారు.

వైభవంగా కల్యాణోత్సవం



ఇందుకూరుపేట: గంగపట్నం మజరా రాంనగర్‌లో జానకీరాముల కల్యాణోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. జానకీరాముల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణను ఎస్సై చల్లా వాసు దంపతులు ప్రారంభించారు. అన్నప్రసాద వితరణకు అమ్మ హేచరీ అధినేత దుగ్గా శంకర్‌రెడ్డి ఉభయకర్తగా వ్యవహరించారు.

నేత్రపర్వంగా కోదండరాముడి తెప్పోత్సవం


బుచ్చిరెడ్డిపాళెంలోని కోదండరామస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి తెప్పోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. సీతారాములను విశేషంగా అలంకరించి కోనేరులోని తెప్పపై కొలువుదీర్చి తెప్పోత్సవం నిర్వహించారు. సీతారాములను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి రావడంతో కోనేరు పరిసరాలు కిక్కిరిశాయి. - బుచ్చిరెడ్డిపాళెం

క్లుప్తంగా

సైకిల్‌స్టాండ్ నిర్మాణానికి భూమి పూజ



బుచ్చిరెడ్డిపాళెం: దామరమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో సైకిల్ స్టాండ్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంకు ఆర్ఎం జోగారావు మాట్లాడుతూ దాదాపు రూ.లక్ష నిధులతో సైకిల్‌స్టాండ్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే పనులను పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. బ్యాంక్ మేనేజర్ సుధాకర్, హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మీటర్ల పంపిణీ



ముత్తుకూరు: మామిడిపూడిలోని జగనన్న కాలనీలో నూతనంగా పక్కాగృహాలు నిర్మించుకున్న పేదలకు విద్యుత్ మీటర్లను బుధవారం పంపిణీ చేశారు. స్థానిక సీతారాముల ఆలయం సమీపంలోని కాలనీలోని లబ్ధిదారులకు సర్పంచ్ కాకి మస్తానమ్మ చేతుల మీదుగా మీటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేత పద్మనాభరెడ్డి, సచివాలయ కన్వీనర్ గౌస్‌బాషా మాట్లాడుతూ 90 శాతం ఇళ్ల నిర్మాణం పూర్తయినందున కాలనీని త్వరలో ప్రారంభిస్తామన్నారు. మాచిరెడ్డి రాజారెడ్డి, కోలాటం రామారావు, శ్రీకాంత్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యను రాజకీయం చేయడం తగదు



మనుబోలు: ఇద్దరు రైతుల మధ్యనున్న భూవివాదానికి రాజకీయ రంగు పులమడం తగదని వైఎస్సార్‌సీపీ నాయకుడు, వీరంపల్లి మాజీ సర్పంచ్ జట్టి సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. సీజేఎఫ్ఎస్ భూముల రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ ద్వారా సురేంద్రరెడ్డి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపిస్తూ అతని సోదరుడు జట్టి రామచంద్రారెడ్డి టీడీపీ నాయకులతో కలిసి మంగళవారం రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. దీనికి జవాబుగా సురేందర్‌రెడ్డి తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరణ ఇచ్చారు. తాను జట్టి రామచంద్రారెడ్డి నుంచి సర్వే నంబర్ 85-2లో ఉన్న 4.02 ఎకరాల పట్టాభూమిలోని 3.86 ఎకరాలను రూ.30 లక్షలకు కొనుగోలు చేశానని తెలిపారు. అందుకు సంబంధించిన రెవెన్యూ పత్రాలను చూపించాడు. తన డబ్బు తనకిస్తే ఇప్పటికిప్పుడు భూమిని రామచంద్రారెడ్డికి తిరిగి ఇచ్చేందుకు సిద్ధమన్నాడు. తాను రూ.30 లక్షలు ఇచ్చిన విషయం వాస్తమని మనుబోలమ్మ ఆలయం వద్ద ప్రమాణం చేస్తానన్నారు. తనపై ఆరోపణలు చేస్తున్న రామచంద్రారెడ్డి గానీ, టీడీపీ నాయకులు గానీ రూ.30 లక్షలు తీసుకోలేదని ప్రమాణం చేసేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అన్నదమ్ముల మధ్యనున్న పొలం వివాదాన్ని కూడా రాజకీయం చేయడం టీడీపీ నాయకులకే చెల్లిందని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ నాయకులు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, గుంజి రమేష్, మోటుపల్లి వెంకటేశ్వర్లు, శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి

పొదలకూరు : పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నేదురుమల్లికి చెందిన యువకుడు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఎస్సై ఎస్కే కరిముల్లా వివరాల మేరకు..నేదురుమల్లికి చెందిన వడిగినేని ధనూష్(23), ధరణి దంపతులు. వీరికి పాప సంతానం. ఇటీవల ధనూష్ మద్యానికి బానిసై నిత్యం తాగుతుండడంతో ఆదివారం తండ్రి వెంకటసుబ్బయ్య, భార్య ధరణి మందలించారు. దీంతో మనస్తాపానికి గురై పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు తొలుత నెల్లూరులోని రామచంద్రారెడ్డి, ఆ తర్వాత నారాయణ ఆస్పత్రుల్లో చేర్పించారు. చివరగా నెల్లూరు జీజీహెచ్‌లో చేర్పించగా అక్కడ చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు ధనూష్ తండ్రి వెంకటసుబ్బయ్య బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మోహినీ అవతారంలో వరదరాజస్వామి



బుచ్చిరెడ్డిపాళెం: జొన్నవాడలోని శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మోహినీ అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రికి గరుడ వాహన సేవను వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పిళ్లెళ్ల ప్రేమసాగర్, ఉభయ కర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి



తోటపల్లిగూడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని మండల సచివాలయాల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు సూచించారు. మండలంలోని చిన్నచెరుకూరు, నరుకూరు గ్రామ సచివాలయాల పరిధిలోని గృహసారథులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్‌కార్యక్రమానికి సంబంధించిన కిట్లను అందజేశారు. పార్టీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, నాయకులు కోడూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆకుల మధు, ముసలి పరంధామయ్య, తదితరులు పాల్గొన్నారు.